11

# నిరుత్సాహముతో నడచుకొనుట

## ప్రవక్తయైన ఏలీయా, 2

## (1 రాజులు 19:1-18)

నీవు తరచుగా నిరుత్సాహ పడతావా? ఏది సరిగా జరగటం లేదన్నట్లు కనిపించిన సందర్భపు అనుభవాలు నీవు కలిగియున్నావా? నీవు గొప్ప ప్రణాళికలు వేసుకొన్నా అవి సఫలం కాలేదా? దాదాపు అందరూ ఇలాంటి అనుభవం కలిగి ఉంటారు.

ప్రవక్తయైన ఏలీయాకన్నా విశ్వాసులైన ప్రజలు ఎక్కువ నిరుత్సాహ పడతారను వాస్తవమునకు ఇంతకన్నా మంచి రుజువు కనుగొనలేము. 1 రాజులు 18లో, కర్మెలు పర్వతం వద్ద, ఏలీయా ద్వారా దేవునికి గొప్ప విజయం కలిగింది. అప్పటినుండి ఇశ్రాయేలు ప్రజలు, దేవుని మాత్రమే ఆరాధిస్తారని అతడనుకొని ఉంటాడు!

దానికి బదులు ఏమి జరిగింది? 1 రాజులు 19:1, 2 ఇలా చెబుతుంది:

> ఏలీయా చేసిన దంతయు అతడు ఖడ్గము చేత ప్రవక్తల నందరిని చంపించిన సంగతియును అహాబు యెజెబెలునకు తెలియజెప్పగా యెజెబెలు ఒక దూత చేత ఏలీయాకు ఈ వర్తమానము పంపించెను – రేపు ఈ వేళకు నేను నీ ప్రాణమును వారిలో ఒకని ప్రాణమువలె చేయని యెడల దేవుడు నీకు గొప్ప అపాయము కలుగజేయును గాక.

ఈ సమయంలో ఏలీయా అనుభూతులను మనం కేవలం ఊహించగలము. ఎంత నిరుత్సాహం! ఎంత అధైర్యం! అతని స్థితి తరువాత వచనాలలో వివరించబడినది:

> కాబట్టి అతడు ఈ సమాచారము తెలుసుకొని, లేచి తన ప్రాణము కాపాడు కొనుటకై పోయి, యూదా సంబంధమైన బెయేర్షెబాకు చేరి, అచ్చట ఉండుమని తన దాసునితో చెప్పి తాను ఒక దిన ప్రయాణము అరణ్యములోనికి పోయి యొక బదరీవృక్షము క్రింద కూర్చుండి, మరణాపేక్షగలవాడై – యెహోవా నీ పితరులకంటె నేను ఎక్కువ వాడను కాను; ఇంతమట్టుకు చాలును, నా ప్రాణము తీసుకొనుము అని ప్రార్థన చేసెను (19:3, 4).

ఆ సమయంలో ఏలీయా నిరుత్సాహపడినంతకంటే, ఇంకెవరు ఎక్కువ నిరుత్సాహపడగలరు? అతి ప్రాముఖ్యమైన ప్రశ్న ఏమంటే: "ఈ సమస్యను నివారించుటకు ఏమి చేయాలి?" ఏలీయా తన నిరుత్సాహమును, అధైర్యమును జయించుటకు దేవుడు సహాయం చేసినట్లు మిగతా 19వ అధ్యాయం చెబుతుంది. ఏలీయా తన ప్రతికూల ఉద్రేకాలను నిర్వహించుట ఎలా నేర్చుకొన్నాడో మనం చూచినప్పుడు, మనం నిరుత్సాహపడినప్పుడు మన జీవితాలలో ఆ సూత్రాలను అన్వయించుకోవాలి.

### దేవుడు మన సహాయమునకు మూలం

*మొదట, దేవుడు ఏలీయా భౌతిక అవసరాలను తీర్చాడు.* అతనికొక దేవదూత సేవ చేశాడు:

> అతడు బదరీవృక్షము క్రింద పరుండి నిద్రించుచుండగా ఒక దేవదూత వచ్చి అతనిని ముట్టి – నీవు లేచి భోజనము చేయుమని చెప్పెను. అతడు చూచినంతలో అతని తల దగ్గర నిప్పుల మీద కాల్చబడిన అప్పమును నీళ్ల బుడ్డియు కనబడెను. గనుక అతడు భోజనము చేసి తిరిగి పరుండెను. అయితే యెహోవా దూత రెండవ మారు వచ్చి అతని ముట్టి – నీ శక్తికి మించిన ప్రయాణము నీకు సిద్ధమై యున్నది, నీవు లేచి భోజనము చేయుమని చెప్పినప్పుడు అతడు లేచి భోజనము చేసి, ఆ భోజనము బలముచేత నలువది రాత్రింబగళ్ళు ప్రయాణము చేసి, దేవుని పర్వతమని పేరు పెట్టబడిన హోరేబునకు వచ్చి … (1 రాజులు 19:5–8).

ఏలీయా సమస్యకు మొదటి పరిష్కారం దేవుని ద్వారా అందించబడినది. ఆహారము, నీళ్లు మరియు విశ్రాంతితో అతని భౌతిక అవసరతలు తీర్చబడ్డాయి.

అదేవిధంగా, జీవితములో మనం కష్టాలు అనుభవిస్తున్నప్పుడు, అది మనకు ఆహారం తీసుకోకుండ, తగినంత విశ్రాంతి లేకుండ చేయుటకు సహాయపడదు. సంపూర్ణ ప్రజలుగా దేవుడు మనలను సృజించాడు. మనం కొన్ని సార్లు మానవ భౌతిక, ఆత్మీయ, సాంఘీక మరియు మానసిక భాగాల గురించి మాట్లాడుతాము; కాని ఆ వివిధ భాగాలన్ని ఒక దానితో ఒకటి పెనువేసుకొని ఉండి, మనలో ప్రతి భాగాన్ని బాధిస్తుంది, మన జీవితములో ఒక దశలో అదే జరుగుతుంది. కాబట్టి, మనం హృదయములో కృంగినప్పుడు, మన ఆధిక్యతలలో ఒకటైన ఆహారము, విశ్రాంతి పొందవలసిన అవసరం ఉంది.

*తరువాత, దేవుడు ఏలీయాను "ఆత్మీయ కార్యము" పై పంపాడు.* అంటే, అతడు తన దైనందిన పనులనుండి దేవుని నడిపింపును బట్టి వైదొలగి; దేవుని పర్వతమైన హోరేబు లేక సీనాయినకు నలబై పగళ్ళు, నలబై రాత్రులు ప్రయాణించాడు. "అతడు లేచి భోజనపు బలముచేత నలువది రాత్రింబగళ్ళు ప్రయాణం చేసి, దేవుని పర్వతమని పేరు పెట్టబడిన హోరేబునకు వచ్చి" (1 రాజులు 19:8) అని మనకు చెప్పబడినది.

ఒక వేళ, ఏలీయా అనుభవం నుండి మనం తిరిగి ప్రాణశక్తిని పొందే మార్గాన్ని నేర్చుకోవచ్చును. దేవుని పని చేయుటలో మనం అలసిపోయి, అధైర్యపడినప్పుడు, జీవితం దుర్భరంగా సాగుతున్నప్పుడు – ఒక మంచి ఉపశమనం ఏమంటే, కొంత సేపు "దానిని విడచిపెట్టి" ప్రార్థనలో, ఆలోచనలో సమయం గడిపినట్లయితే మనం ప్రయోజనం పొందవచ్చును. కొన్ని సార్లు యేసు ఒంటరిగా ఉండుటకు లేక తన శిష్యులతో గడుపుటకు సమూహమునుండి తప్పించుకొనేవాడు. అప్పుడప్పుడు, మన ఆత్మీయ బ్యాటరీలు తిరిగి నింపుకొనుటకు మన దైనందిన కార్యక్రమాల నుండి తప్పుకోవాలి.

## దేవునియందు మన నమ్మిక అతి ప్రాముఖ్యమైనది

*తానున్న పరిస్థితులలో దేవుని జ్యోక్యమును ఆలోచించమని దేవుడు ఏలీయా అడిగాడు.* ఈ విషయంలో మనం కథ యొక్క కేంద్ర భాగానికి వస్తాము:

> అచ్చట ఉన్న ఒక గుహలో చేరి బసచేసెను. యెహోవా వాక్కు అతనికి ప్రత్యక్షమై – ఏలీయా ఇచ్చట నీవేమి చేయుచున్నావని అతని నడుగగా అతడు – ఇశ్రాయేలు వారు నీ నిబంధన త్రోసివేసి నీ బలిపీఠములను పడగొట్టి నీ ప్రవక్తలను ఖడ్గము చేత హతము చేసిరి, సైన్యముల కధిపతియు దేవుడునగు యెహోవా కొరకు మహా రోషముగలవాడనై నేను ఒకడను మాత్రమే మిగిలియుండగా వారు నా ప్రాణమును కూడ తీసివేయుటకై చూచుచున్నారని మనవి చేసెను.

> అందుకాయన–నీవు పోయి పర్వతము మీద యెహోవా సముఖమందు నిలిచియుండుమని సెలవిచ్చెను. అంతట యెహోవా ఆ వైపున సంచరింపగా బలమైన పెనుగాలి లేచెను, యెహోవా భయమునకు పర్వతములు బద్దలాయెను; శిలలు ఛిన్నాభిన్నము లాయెనుగాని యెహోవా ఆ గాలి దెబ్బయందు ప్రత్యక్షము కాలేదు. గాలి పోయిన తరువాత భూకంపమును కలిగెను గాని ఆ భూకంపమునందు యెహోవా ప్రత్యక్షము కాలేదు. ఆ భూకంపమైన తరువాత మెరుపు పుట్టెను గాని ఆ మెరుపునందు యెహోవా ప్రత్యక్షము కాలేదు, మెరుపు ఆగిపోగా మిక్కిలి నిమ్మళముగా మాటలాడు ఒక స్వరము వినబడెను.[1] ఏలీయా దాని విని తన దుప్పటితో ముఖము కప్పుకొని బయలు దేరి గుహవాకిట నిలిచెను. అంతలో – ఏలీయా, ఇచ్చట నీవేమి చేయుచున్నావని యొకడు పలికిన మాట అతనికి వినబడెను. అందుకతడు – ఇశ్రాయేలు వారు నీ నిబంధనను త్రోసివేసి, నీ బలిపీఠములను పడగొట్టి, నీ ప్రవక్తలను ఖడ్గముచేత హతము చేసిరి. సైన్యముల కధిపతియు దేవుడునగు యెహోవా కొరకు మహారోషముగలవాడనై నేను ఒకడను మాత్రమే మిగిలియుండగా వారు నా ప్రాణము తీసివేయుటకై చూచుచున్నారని చెప్పెను (1 రాజులు 19:9–14).

ఏలీయాను ఆలోచించేలా చేయాలని దేవుడు ఆసక్తి కలిగియున్నాడు. "ఇచ్చట నివేమి చేయుచున్నావని?" దేవుడు ఏలీయాను అడిగాడు (19:9, 13). ఏలీయా అతని సమస్యలను ఏకరువు పెట్టాడు, అతడు, ఇశ్రాయేలు వారు నీ నిబంధనను త్రోసివసి నీ బలిపీఠములను పడగొట్టి నీ ప్రవక్తలను ఖడ్గము చేత హతము చేసిరి, సైన్యముల కధిపతియు దేవుడునగు "యెహోవా కొరకు మహారోషముగలవాడనై" నేను ఒకడును మాత్రమే మిగిలియుండగా వారు నా ప్రాణమును కూడ తీసివేయుటకై చూచుచున్నారని మనవి చేసెను (19:10). దేవుడు మరల అదే ప్రశ్న అతనిని అడిగినప్పుడు, అతడు మరల అదే జవాబు ఇచ్చాడు (19:14). ఒక వేళ అతనికొరకు దేవుడు ఉద్దేశించిన పాఠం అతడు గుర్తించలేదని ఇది సూచిస్తుంది. ఏలీయా వాస్తవాలను అదే రీతిగా అర్థం తేసుకొన్నాడు: అతడు పరిస్థితి పై తట్టున ఉన్నాడు మరియు అతడు తన సమస్యలపైనే దృష్టి నిలిపాడు. అది అర్థం చేసుకోతగినది, కాదా? మనం ఏలీయా ఉన్న దురవస్థలో ఉన్నట్లయితే, మనం అతడు ఆలోచించినట్లు ఆలోచించేవారము కాదా? నా భార్య కొన్ని సార్లు దానినిలా చెబుతుంది: "ఒక వ్యక్తికి పన్ను నొప్పి ఉన్నట్లయితే, అతడు దాని గురించి మాత్రమే ఆలోచిస్తాడు." ఏలీయా అనుభవించినంత కష్టాన్ని ఒక వ్యక్తి అనుభవిస్తున్నప్పుడు, అతడి ఆలోచనను అతని సమస్యలు అధిగమిస్తాయని అర్థం చేసుకోవచ్చును.

అతని పరిస్థితులను ఏలీయా వేరే విధంగా చూడాలా? ఏలీయా వేరే కోణం నుండి వాటిని చూడాలని దేవుడు ప్రయత్నిస్తున్నాడు. దేవుడు గాలిలో లేడు, భూకంపములో లేడు, లేక అగ్నిలో లేడు పురాతన రోజులలో కూడ దేవుని యొక్క సన్నిధి భౌతిక తొందరల ద్వారా తెలియపరచబడలేదు (చూడుము నిర్గమకాండము 19:18, 19, అలాగే 1 రాజులు 18)లో ఏలీయా గొప్ప విజయం, "మిక్కిలి నిమ్మళముగా మాటాలాడు స్వరము"లో కూడ (1 రాజులు 19:12; KJV); దేవుడున్నట్లు గ్రంథం చెప్పుటలేదు; ముఖ్యంగా ఆ స్వరమునకు ఏలీయా దాని విని "తన దుప్పటితో ముఖము కప్పుకొని బయలుదేరి గుహవాకిట నిలిచెను" (19:13), తన దుప్పటితో తన ముఖం కప్పుకొనుట ద్వారా, అతడు దేవుని సన్నిధిని ఎరిగి, తన్ను కప్పుకొనుట[2] అవసరమని గుర్తించినట్లు అతడు సూచించాడు.

ప్రవక్త సమస్యను ఎరిగియుండగా, దేవుడు ఏలీయాకు ఏమి బోధించాలని

ప్రయత్నిస్తున్నాడు? *కొన్ని సార్లు దేవుడు దృశ్యమైన సంఘటనల ద్వారా పని చేయడు, కాని అల్ప సంగతుల ద్వారా చేస్తాడు.* ఒక వేళ ప్రాథమిక సమాచారం ఏమంటే, దేవుడు ఎక్కడ ఉన్నాడో లేక ప్రత్యేకమైన సమయంలో ఆయన ఏమి చేస్తున్నాడో నిర్ణయించుటలో ఏలీయా అశక్తుడు. ఏమి జరిగినా దానికి బదులు, ప్రతిసారి దేవుడు అద్భుత సంఘటనలలో కనిపించక పోయినా, దేవుడింకా సజీవంగా ఉన్నాడని, అతడంగీకరించ వలసి యున్నది.

ఆ సత్యమును గూర్చి మనం ఎరిగి యుండాలి. మనం మన సొంత సమస్యలు, అధైర్యాలతో నింపబడియున్నప్పుడు, మనస్సుకు నాటే అద్భుతములో కాక పోవచ్చును, కాని ఒక సాధారణ సంఘటనలో, దేవుడు పని చేస్తున్నాడు. సాధ్యతను చూచుటలో మనం తప్పిపోతాము. మనం దేవునికి ఘనతను ఆపాదించాలి: మన అరకొర ఫలితాలతో మనం నిరుత్సాహములో ఉన్నప్పుడు కూడ మనం చేస్తున్న పనిలో ఆయన మంచిని నెరవేర్చగలడు.

## పని ఉపశమనముగా ఉండవచ్చును

*దేవుడు ఏలీయాను తిరిగి పనిలోనికి వెళ్ళమని బలవంతం చేశాడు.* "ఆత్మీయ కార్యమ"ని పిలువబడు దానిని ఏలీయా కలిగియుండుట కొరకు, దేవుడు సిద్ధబాటు చేస్తుండగా, ఏలీయా తన పని నుండి ఎక్కువ కాలం దూరంగా ఉండాలని దేవుడు తలంచనట్లు స్పష్టమవుతుంది. "ఇచ్చట నీ వేమి చేయుచున్నావు?" అని దేవుడడిగినప్పుడు, ఏలీయా ఇశ్రాయేలీయుల దగ్గరకు వెళ్లి తన పని ప్రారంభించుటకు సమయమైనదని దేవుడు సూచించియుండవచ్చును. అప్పుడు, 1 రాజులు 19:15 ప్రకారం, "నీవు మరలి అరణ్యమార్గమున దమస్కునకు పోయి ... ," దేవుడు "నీవు మరలి ..." అని ఏలీయాకు ఆజ్ఞ ఇచ్చినప్పుడు, ఆయన, అతనికి తిరిగి పని ప్రారంభించమని చెబుతున్నాడు, మరియు ఏది ఎలా చేయాలో ప్రత్యేకమైన ఆజ్ఞలను ఇచ్చాడు.

అదేవిధంగా, మన నిరుత్సాహమునకు ఒక మంచి మందు "తిరిగి పనికి వెళ్లుట" – కొన్ని రోజులు సెలవు తీసుకొన్నప్పటికి తిరిగి పనిలోనికి వెళ్లాలి. ఎప్పుడూ చేసే మరియు నిరీక్షణ గల మన పనిలో కొనసాగుతున్నప్పుడు అది మన మనస్సులలో నుండి నిరుత్సాహమును, అధైర్యాన్ని తీసివేస్తుంది.

## ఇతరులు మనకు బలాన్నిస్తారు

*సహాయం పొందమని దేవుడు ఏలీయాతో చెప్పాడు.* ముగ్గురు వ్యక్తులను అభిషేకించమని వారు అహాబు మరియు బయలు వాదముతో పోరాడు పోరాటంలో సహాయంగా ఉంటారని దేవుడు ప్రవక్తకు ఆజ్ఞాపించాడు:

> అప్పుడు యెహోవా అతనికి సెలవిచ్చిన దేమనగా – నీవు మరలి అరణ్య మార్గమున దమస్కునకు పోయి దానిలో ప్రవేశించి సిరియా దేశము మీద హజాయేలునకు పట్టాభిషేకము చేయుము;[3] ఇశ్రాయేలువారిమీద నింషీ కుమారుడైన యెహూకు పట్టాభిషేకము చేయుము; హజాయేలు యొక్క ఖడ్గమును తప్పించుకొనువారిని యెహూ హతము చేయును; యెహూ యొక్క ఖడ్గమును తప్పించుకొనువారిని ఎలీషా హతము చేయను (1 రాజులు 19:15–17).

మనము ఓడిపోయాము అను అనుభూతి చెందినప్పుడు, మనమలాగే స్నేహితులు, బంధువుల

నుండి సహాయాన్ని పొందవలసియుంది. మనము సంఘ జీవులము. ముఖ్యంగా కష్టము, నిరుత్సాహము లేక అధైర్యపడిన సమయాలలో, మన లక్ష్యాలను నెరవేర్చుటలో మనకు సహాయపడునట్లు తోటి పనివారు మనకు అవసరం.

## దేవుడు మనకు ధైర్యమిచ్చువాడు

*ఏలీయా ఒంటరివాడు కాదని దేవుడు చెప్పాడు.* "ఇశ్రాయేలు వారిలో బయలునకు మోకాళ్ళూనకయు, నోటితో వాని ముద్దు పెట్టుకొనకయు నుండు ఏడు వేలమంది నీకింకను మిగిలియుందురని" (1 రాజులు 19:18) దేవుడు మాట్లాడాడు. ఏలీయా ఒంటరి వాడనుకొన్నాడు మరియు "నేనొక్కడనే మిగిలి యున్నానని" (19:10, 14) చెప్పాడు. అయినప్పటికి, అతడు ఒంటరివాడు కాదు! ఇశ్రాయేలు వారిలో బయలునకు మోకాళ్ళూనకు దేవుని మాత్రమే గౌరవించు వ్యక్తి ఈయనొక్కడు మాత్రమే కాదు.

*మనము ఒంటరివారము కాదు.* కొన్ని సార్లు మనం ఒంటరివారమని అనుకొంటాము, విశ్వాసంగలవారము మనమే లేక శ్రమలు పొందుచున్నవారము మనమే అని అనుకొంటాము. "నీ కొచ్చిన కఠిన పరీక్షలాంటిది ఎవరికీ వచ్చి ఉండదు," అని మనమలోచిస్తాము. అలాంటి ఆలోచనలు మనకుంటే, మనం ఎప్పుడూ దాదాపు తిప్పలో ఉన్నట్లే. ఆలాంటి పరిస్థితులలో ఇతరులు విశ్వాసం గలవారై ఉంటారు. మనగురించి ఆలోచించేవారు, మనకు సహాయం చేసే ప్రజలున్నారని మనం మరచిపోకూడదు.

అన్నిటికి మించి, మనం హృదయములో కృంగినప్పుడు, దేవుడు మనతో ఉన్నాడన్న వాస్తవం నుండి మనం ధైర్యం పొందవచ్చును! ఏలీయా అధిక నిరుత్సాహంతో ఉన్న సమయములో ఒక వేళ అది అతనికి బహు ధైర్యం పుట్టించే ఆలోచనయై ఉంటుంది. దేవుడు అతనిని గమనించి సహాయం చేశాడు. నేడు కూడ దేవుడు అదే పని చేస్తాడని మనం నమ్మవచ్చును.

## ముగింపు

నీవు నిరుత్సాహముతో ఉన్నావా? ఇప్పుడు కాకపోతే, బహుశా ఒక రోజు నీవు నిరుత్సాహపడవచ్చును. అలా జరిగినప్పుడు, అధైర్యం కొరకు ఈ ఆరు నివారణలు ప్రయత్నించు:

- నీ భౌతిక అవసరతలు తీర్చుకో.
- ఆత్మీయ కార్యాలు కొనసాగించు.
- నీవున్న పరిస్థితులలో దేవుని జ్యోకం ఆలోచించు.
- తిరిగి పనికి వెళ్లు.
- సహాయం పొందు.
- నీవు ఒంటరివి కావని గుర్తుంచుకో.

మనలను ధైర్యపరచే విషయమేమంటే, అధైర్యపడటం పాపం కాదని గుర్తుంచుకోవటం కావచ్చును. ఏలీయా లాంటి గొప్ప ప్రవక్త కృంగిపోతే, ఏదో ఒక సమయంలో నిరత్సాహపడకుండ ఈ జీవితాన్ని కొనసాగించాలని మనం ఎదురుచూడ కూడదు.

ధైర్యంగా ఉండుటకు కొన్ని మంచి కారణాలు ఏమిటి?

- దేవుడు ఇంకా సింహాసనముపై ఉన్నాడు; ఆయన సార్వభౌమాధికారియై ప్రజల జీవితాలలో తన చిత్తాన్ని జరిగిస్తాడు.
- క్రీస్తు మన రక్షకుడు, మనలను రక్షించుటకు ఆయన తన రక్తాన్ని చిందించాడు. ఆయన రక్తము ద్వారా రక్షణ ప్రతివారికి అందుబాటులో ఉంది. రక్షింపబడుటకు మనము తెలివిగల వారమో లేక నీతి గల వారమో లేక సరైన కుటుంబములో పుట్టడం మొదలుగునవి అవసరం లేదు. మనం చేయవలసిన దంతా, దేవుని కృపాదానమును నూతన నిబంధనలో ఇచ్చిన విధంగా అంగీకరించాలి: వినాలి, విశ్వసించాలి, మారుమనస్సు పొందాలి, నీ విశ్వాసాన్ని ఒప్పుకోవాలి మరియు పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందాలి.
- క్రైస్తవులముగా మనము క్రీస్తుయేసు నందున్న ఆత్మ సంబంధమైన ఆశీర్వాదములను (ఎఫేసీయులకు 1:3) అనుభవింపవచ్చును.
- మనం క్రీస్తును ధరించుకొని విశ్వాసముగల క్రైస్తవ జీవితాలు జీవించినట్లయితే పరలోకం మనదవుతుంది.

నీ జీవితములో నిరుత్సాహం నిన్ను ఎప్పుడూ ఒంటరిగా నడిపింపని, నీవెప్పుడూ ప్రోత్సాహింపబడుటకు కారణం కలిగి ఉండే అలాంటి జీవితాన్ని ప్రారంభిస్తావా? అయితే యేసు క్రీస్తు ద్వారా ఇవ్వ జూపుతున్న రక్షణ బహుమానమును అంగీకరించుము.

---

సూచనలు

[1]ఈ వాక్యం నానా విధాలుగా "ఇంకా మెల్లనైన స్వరం"గా తర్జుమా చేయబడినది (KJV; see the NKJV; RSV); "నిశ్శబ్దమైన శబ్దము" (NRSV); "సోమ్మసిల్లిన గొనుగుడు శబ్దము" (REB); "చిన్న గుసుగుసలాడు శబ్దము" (NAB); "స్వల్ప గొనుగుడు శబ్దము" (NJB); "సౌమ్యమైన గుసగుస" (NIV). ఒక ఆధారం ఇలా చెబుతుంది, "సొమ్మసిల్లిన గుసగుస, నెమ్మదైన స్వరం, సద్దులేని మరియు చిన్న శబ్దం అనుసరించినది. అది దేవుడని ఏలీయాకు వెంటనే తెలుసు!" (R. D. Patterson and Hermann J. Austel, "1, 2 Kings," in *The Expositor's Bible Commentary,* vol. 4, *1 Kings-Job* [Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1988], 150). [2]"దేవుని స్వరముగా, గతంలో మోషేకు సంభవించినట్లు (నిర్గమకాండము 3:6) దేవుని చూడకుండునట్లు శబ్దానికి వ్యతిరేకమైన శబ్దము" (John William Wevers, "The First Book of the Kings," in *The Interpreter's One-Volume Commentary on the Bible*, ed. Charles M. Laymon [Nashville: Abingdon Press, 1971], 194). [3]తన దుప్పటిని ఎలీషాపై వేయుట ద్వారా ఏలీయా అతనిని అబిషేకించాడు (1 రాజులు 19:19–21). హజాయేలుతో కలిసి ఇద్దరి అభిషేకమును రెండవ రాజులు తెలియజేసినది (2 రాజులు 8:13) మరియు యెహూ అభిషేకం (9:1–6).